www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 149 | హైదరాబాద్ | ఆదివారం | 17-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేయాలి



**హైదరాబాద్ ఆగస్టు 16(సిద్దిపేట పవర్):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు.

మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు.

# అవసరమైతే రాకపోకలు నిషేధించాలి!

పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచన

జలాశయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచ



## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు...

# పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?

మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు

పోలవరం కాఫర్ డ్యాం రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏ మౌనంగా ఉందని విమర్శ

ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణ





**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి

..మిగతా 2లో

## మార్వాడీల విషయంలో కాంగ్రెస్ స్టాండ్ ఇదే..

మార్వాడీలు మనలో ఒకరు..

వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదన్న టీపీసీసీ చీఫ్

బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదన్న మహేశ్ కుమార్ గౌడ్

రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడి



**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

"మార్వాడీ గో బ్యాక్" అంశంపై, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మార్వాడీలు మన దేశానికి చెందినవారని, వారంతా మనలో ఒకరని, అలాంటి వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేష్ల విషయంలో

..మిగతా 2లో

## రేవంత్ రెడ్డి చదివింది చంద్రబాబు స్క్రిప్టే

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం

చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టునే రేవంత్ చదువుతున్నారని ఆరోపణ

బనకచర్ల కుట్రకు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు

గోదావరి జలాలపై మరో ప్రాజెక్టు కట్టేందుకు యత్నం

తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని విమర్శ



**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి సొంత ఆలోచనలతో మాట్లాడటం లేదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టును యథాతథంగా చదువుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు పూర్తిగా 'బనకచర్ల కుట్ర'కు అనుకూలంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. పొరుగు రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన అలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి, చంద్రబాబు డైరెక్షన్‌లో

..మిగతా 2లో

## పెన్షన్ పెంచుతావా గద్దె దిగుతావా?

రేవంత్‌రెడ్డికి మంద కృష్ణ మాదిగ వార్నింగ్..



2

## అమెరికా బయల్దేరిన ఎమ్మెల్సీ కవిత..

అమెరికాకు కల్వకుంట్ల కవిత పయనం

శంషాబాద్ ఎయిర్ పోర్టులో సెండాఫ్ ఇచ్చిన భర్త

చిన్న కుమారుడు ఆర్యను కాలేజీలో చేర్పించేందుకు అమెరికాకు



2

## కాళేశ్వరంపై సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్..

హరీశ్ రావు, వినోద్ కుమార్ తదితర నేతలతో కేసీఆర్ సమాలోచనలు

ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టే అంశంపై చర్చ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన కేసీఆర్



**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నివేదికలో ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు, పలువురు ఉన్నతాధికారులపై కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. వీటిని తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం.

ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లో హరీశ్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్ తదితర ముఖ్య నేతలతో నిన్న సమావేశమయ్యారు. ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిలిచిపోయిన ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేలా

..మిగతా 2లో

## కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూల్చేశాయ్

కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా ఉంచారని విమర్శ

2023లో మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని కేసు నమోదైందన్న ఆర్ఎస్పీ

కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేదన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కుట్ర ప్రకారం కూల్చివేశాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేలుళ్ళ వెనుక రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నారన్న అనుమానం ఉందన్నారు. మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుకు కారణం బీజేపీ, కాంగ్రెస్ లే కారణమని ఆరోపించారు. రేవంత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు... వారి అనుచరుల

..మిగతా 2లో

# అవసరమైతే రాకపోకలు నిషేధించాలి!

- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచన
- జలాశయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచన

**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

వర్షాల ప్రభావం అధికంగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సహా అన్ని సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.



## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు... పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?

**మొదటిపేజీ తరువాయి**

మూర్ఖత్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి... పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు.

గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తు చేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ



రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డి చదివింది చంద్రబాబు స్క్రిప్టే

**మొదటిపేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

గోదావరి జలాల వినియోగంపై కూడా ఆయన స్పందించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదావరి నీటిపై కొత్తగా మరో ప్రాజెక్టు నిర్మించడానికి ఏమాత్రం అవకాశం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ, కొత్త ప్రాజెక్టుల గురించి మాట్లాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.



## పెన్షన్ పెంచుతావా గద్దె దిగుతావా? రేవంత్‌రెడ్డికి మంద కృష్ణ మాదిగ వార్నింగ్..

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పింఛన్‌దారులను మోసగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, ఆసరా పింఛన్ రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. 20 నెలలు దాటినా అమలు చేయట్లేదని విమర్శించారు. పింఛన్‌దారులకు నెలకు రూ. వెయ్యి కోట్ల చొప్పున అందాల్సి ఉంటే.. ఇప్పటివరకు రూ.20 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా నెరవేర్చడం లేదన్నారు.

తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత ఉన్న వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.అధికార పక్షం అన్యాయం చేస్తుంటే ప్రతిపక్షం నోరు విప్పడం లేదన్నారు. తెలంగాణలో చేయూత ద్వారా పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా లబ్ధిదారులకు నాలుగు



వేల రూపాయలు చెల్లిస్తామని.. ఆ తర్వాత విస్మరించిందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేదన్నారు. నవంబర్ మొదటివారంలో పెన్షన్‌తో పాటు పది నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెన్షన్లు ఇవ్వకపోతే దివ్యాంగుల సమాజ చేయూత దారులందర్నీ మరో ఉద్యమానికి మానసికంగా సిద్ధం చేయడానికి ఎమ్మార్పీఎస్ బాధ్యత తీసుకుంటుందని హెచ్చరించారు. నవంబర్ 26న పెన్షన్ దారుల పోరాట దినంగా ప్రకటించి.. దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారులతో చలో హైదరాబాద్ కు పిలుపునిస్తామన్నారు. ఇందిరా పార్క్ దగ్గర ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూల్చేశాయ్...

**మొదటిపేజీ తరువాయి**

ఫోన్ కాల్స్ టేడాను బయటకు తీయాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ చుట్టు ప్రక్కల ఫోన్ కాల్స్ డీటైల్స్ బయటకు తీయాలని.. మేడిగడ్డలో పిల్లర్ కుంగటంపై సిట్ విచారణ జరపాలని చెప్పింది. అక్టోబర్ 21, 2023న రవికాంత్ అనే ఇంజినీర్ అసిస్టెంట్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ ఎందుకు జరపడం లేదు? అని ప్రశ్నించారు. మేడిగడ్డ పిల్లర్ కు క్రాక్ ఎందుకు వచ్చిందో కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎందుకు చెప్పలేదు? అని నిలదీశారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే ప్రభుత్వం పీసీ ఘోష్ కమిషన్ వేసిందన్నారు. కిషన్ రెడ్డి ఆదేశాలతోనే ఒక్క రోజులోనే NDSA మేడిగడ్డకు వచ్చిందని తెలిపారు.

కేసీఆర్‌ను బద్నాం చేయటానికి స్క్రిప్ట్ ప్రకారం కూల్చివేశారని.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ కు కావాలనే మరమ్మత్తులు చేయటం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ ఆరోపించారు. "ఆంధ్ర



పెట్టుబడిదారుల ప్రతినిధిగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. సీఎం రమేష్ కు వేల కోట్ల కాంట్రాక్టులు కట్టబెడుతున్నారు. మేడిగడ్డ దగ్గర జరిగిన పేల్లుళ్ళ వెనుకున్న అసాంఘీక శక్తులు కాంగ్రెస్, బీజేపీలే. బీఆర్ఎస్ హాయాంలో అప్పులపై ముఖ్యమంత్రి రేవంత్ అవాస్తవాలు చెప్పారని పార్లమెంట్ సాక్షిగా తేలింది. ప్రజాభవన్ లో బంగారు బాత్రూమ్ లు ఉన్నాయన్న భట్టి.. అదే భవన్ లో ఎలా ఉంటున్నారు." అని ఆర్ఎస్ ప్రవీణ్ వ్యాఖ్యానించారు.

## కృష్ణాష్టమి వేడుకలో కన్నయ్య వేశాధారణలో లక్ష్విక్ గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ ఆగస్టు 16 ప్రతి-నిధి**

కృష్ణాష్టమి రోజు చిన్నపిల్లల సందడి అంతా ఇంత కాదు.ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నవాళ్లు తమ బిడ్డలను కన్నయ్య వేశాధారణతో అలంకరించి మురిసిపోతారు. ఇదే నేపథ్యంలో దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో లక్ష్విక్ గౌడ్ అనే ఓ బాలుడికి కృష్ణుడు గోపికల వేశాధారణ వేసి సందడి చేశారు.ఆ వేశాధారణలో ఉన్నా తమ బిడ్డని తల్లిదండ్రులు చూసి మురిసిపోయారు.మన పండుగలను సంస్కృతి సంప్రదాయాలను మన పిల్లలకు తెలియజేయాలనీ ఈ వేశాధారణతో చూపారు.



## అమెరికా బయల్దేరిన ఎమ్మెల్సీ కవిత..

- అమెరికాకు కల్వకుంట్ల కవిత పయనం
- శంషాబాద్ ఎయిర్ పోర్టులో సెండాఫ్ ఇచ్చిన భర్త
- చిన్న కుమారుడు ఆర్యను కాలేజీలో చేర్పించేందుకు అమెరికాకు

**హైదరాబాద్ ఆగస్టు 16 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు పయనం అయ్యారు. శనివారం ఉదయం పెద్ద కుమారుడు ఆదిత్య, చిన్న కుమారుడు ఆర్యతో కలిసి అమెరికాకు బయల్దేరారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో కవిత భర్త అనిల్, కుటుంబ సభ్యులు, తెలంగాణ జాగృతి నాయకులు సెండాఫ్ ఇచ్చారు. చిన్న కుమారుడు ఆర్యను కాలేజీలో చేర్పించేందుకు కవిత అమెరికా వెళుతున్నారు. 15 రోజుల పాటు అమెరికా పర్యటనలో ఉండనున్నారు. ఎమ్మెల్సీ కవిత సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

అమెరికా పర్యటన నేపథ్యంలో తండ్రి కేసీఆర్‌ను కలిసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ కవిత ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు శుక్రవారం వెళ్లారు. చిన్న మనువడు ఆర్యను కేసీఆర్ ఆశీర్వదించారు. ఇక కవిత అమెరికా పర్యటనకు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ఇప్పటికే అనుమతించిన విషయం తెలిసిందే. అమెరికాకు వెళ్లేందుకు అనుమతి కావాలంటూ.. రౌస్ అవెన్యూ కోర్టును కవిత ఆశ్రయించారు. కోర్టు ఆమె పాస్‌పోర్టును రిలీజ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితను 2024 మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఐదు నెలల జైలు శిక్ష అనంతరం షరతుల మీద బెయిల్ మంజూరైంది. ఆ సమయంలో కవిత తన పాస్‌పోర్టును రౌస్ అవెన్యూ కోర్టులో సమర్పించారు.



## స్కందగిరి లో ఆది కృత్తిక పాల్గుడ ఉత్సవాలు

- శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి క్షీరాభిషేకం, లక్షార్చన
- మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం

**సికింద్రాబాద్, ఆగస్ట్ 16 ( సిద్దిపేట పవర్) :**

సికింద్రాబాద్ పద్మారావు నగర్ లోని స్కందగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శనివారం ఆది కృత్తిక పాల కావడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకొని భుజాన పాల కావడి ధరించి గిరిప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక క్షీరాభిషేకం పూజలు నిర్వహించారు. చిన్నారులు సైతం పాలకావడి లను భుజాన ఎత్తుకొని ఆలయ ప్రదక్షిణలు చేయడం విశేషం. ఆలయ పండితులు శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజలతో పాటు మహాన్యాస ఏకాదశ



రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే లక్షార్చన, పుష్పాంజలి, మంగళహారతి చేశారు. వెండిరథంపై స్వామి వారి ఉత్సవమూర్తులతో ఆలయం చుట్టు గిరిప్రదక్షిణ నిర్వహించగా, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.





## మార్వాడీల విషయంలో కాంగ్రెస్ స్టాండ్ ఇదే..

**మొదటిపేజీ తరువాయి**

వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై ఆయన స్పందిస్తూ.. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో మాట్లాడారో తెలుసుకుంటామని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. తనకు మంత్రి పదవి ఇస్తామనే హామీతోనే పార్టీలో తిరిగి చేర్చుకున్నారని, తాను పార్టీలో చేరినప్పుడు ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామనే విషయం తెలియదా అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ పైవిధంగా స్పందించారు.



## కాళేశ్వరంపై సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్..

**మొదటిపేజీ తరువాయి**

సుప్రీంకోర్టులో పిటిషన్ వేసే అంశంపై కేసీఆర్ చర్చించినట్టు సమాచారం.

బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై కూడా కేసీఆర్ ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం నివేదిక, అసెంబ్లీ సమావేశాలు, ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం, దానిని అధిగమించేందుకు ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై కూడా కేసీఆర్ చర్చించారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజల్లోకి ఎలా వెళ్లాలనే దానిపై కూడా సమా



లోచనలు జరిపినట్టు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశాన్ని కేటీఆర్ చూసుకుంటారని కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 16 ప్రతినిధి**

దుబ్బాక మునిసిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండవ వార్డులో దుబ్బాక ఎమ్మెల "కొత్త ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రెండవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి కృషితో ఈ రోజు బాధితుడు మద్దికుంట మహేష్ మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి ఈ కార్యక్రంలో నాయకులు కొమ్ము బాబు,దుబ్బాక బాలకిషన్,దాసరి దేవరాజు,మద్దికుంట నర్సింలు,చిన్న,రాగురుకుల నిఖిల్,దవ రవి,కంకణాల బాబు,మద్దికుంట బాలకిషన్,మద్దికుంట రాజు (సింగర్ )మరియు తదితరులు పాల్గొన్నారు

## బేగంపేట లో వాజ్ పేయి వర్ధంతి

**సికింద్రాబాద్, ఆగస్ట్ 16 ( సిద్దిపేట పవర్):**

భారత రత్న, దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 7 వ వర్ధంతిని శనివారం బేగంపేట్ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట బీజేపీ యువమోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నాయకులు సత్యనారాయణ,బాబురావు, గుంటి సత్యనారాయణ,కిరీటా, వికాస్, చంద్రపాల్ రెడ్డి, గోపి శ్రీనివాస్,మల్లేశ్,సిద్దు పాల్గొన్నారు





## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల సిబ్బందికి పెన్నులు డైరీలు అందజేత

- పూర్వ విద్యార్థి దానంపల్లి కనకయ్య
- దాదాపు 300 మంది విద్యార్థులకు పెన్నులు అందజేత

**నంగునూరు ఆగస్టు 15 ( సిద్దిపేట పవర్ )**

నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన దానం పల్లి కనకయ్య అనే పూర్వ విద్యార్థి వృత్తిరీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తాను చదివిన పాఠశాల గుర్తుగా ప్రస్తుతం చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులకు పెన్నులు అందించడం జరిగింది. నర్మెట్ట జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ మరియు మండల పరిషత్ స్కూల్ మరియు కస్తూరిబా గాంధీ హాస్టల్లో ఉపాధ్యాయులకు డైరీలు పెన్నులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్మెట మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు మరియు జన జాగృతి రిపోర్టర్ పరశురాములు, పూర్వ విద్యార్థుల అయినటువంటి శనిగరం నాగేంద్రబాబు, దాచవరం రాజశేఖర్, లింగంపల్లి రాజు, నందగిరి శేఖర్ పాల్గొనడం జరిగింది.




## యాదవ రెజిమెంట్ పున: స్థాపన అమలు చేయాలి

- వడితం కిరణ్ కుమార్ యాదవ్
- అఖిల భారత యాదవ మహాసభ నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షుడు

**నంగునూరు, ఆగస్టు16 (సిద్దిపేట పవర్)**

ఇండియన్ ఆర్మీలో అహిర్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహసభ డిమాండ్ చెస్తుంది. 1962 నవంబర్ 18న చైనాతో జరిగిన యుద్ధంలో 114 మంది యాదవ సైనికులు అమరులయ్యారని వారి త్యాగాలకు సరైన గుర్తింపు లభించలేదని నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు. రేజంగ్ల రాజ్ కళాశయాత్ర 1962 భారత్ చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధులను స్మరించుకుంటూ అఖిల భారత యాదవ మహసభ నంగునూరు మండల యాదవ సంఘం ఆద్వర్యంలో యాదవ కుల భాందవులందరం కలిసి స్వాగతం పలుకడం జరిగింది వారు మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజంగ్ల రాజ్ కళాశయాత్ర 2025 ఏప్రిల్ 13న బీహార్ రాష్ట్రంలోని చాప్రా జిల్లా నుండి ప్రారంభమైంది ఈ యాత్ర 1962 భారత్ చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధులను స్మరించడమే ప్రధాన ఉద్దేశం గా కొనసాగుతుంది బీహార్ నుండి ప్రారంభమైన యాత్ర ఝార్ఖండ్ పశ్చిమబెంగాల్ ఛత్తీస్గఢ్ ఒడిశా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ పుదుచ్చేరి కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర గుజరాత్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ హర్యానా రాష్ట్రాలలో కొనసాగుతుంది ఈ కళాశాయాత్ర నవంబర్ 18 వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మూయనుంది అక్కడ దేశం నలుమూలల నుండి వచ్చిన నాయకులతో కలిసి అహిర్ యాదవ రెజిమెంట్ పునస్థాపన కోసం డిమాండ్ చేయబడుతుంది యాత్ర దేశభక్తి శౌర్య గాతల అభివృద్ధి యాదవుల మలుపు తిరిగిన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర కృషిగా నిలుస్తుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ గుండెలి రాజయ్య యాదవ్ వర్దోల్ వేణుచక్రవర్తి యాదవ్ ఎల్పుల ఐలయ్య యాదవ్ బొల్లు తిరుపతి యాదవ్ చెలికాని మల్లేశం యాదవ్ పరశురాములు యాదవ్ ఆంజనేయులు యాదవ్ మల్లేశం యాదవ్ వెంకటేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ వివిధ గ్రామాల యాదవ కుల భాందవులు తదితులున్నారు



## అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు.. అన్నదానం

సిద్దిపేట పట్టణంలోని సీతారాం నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆంజనేయస్వామికి గణపతి పూజ,అభిషేకం,స్వస్తివచనం వంటి పూజలు నిర్వహించారు.ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాధా శంకరయ్య ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ



ప్రతి శనివారం ఆలయం వద్ద అన్న ప్రసాదం పంపిణీ ఉంటుందని భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించాలని కోరారు.



# కృష్ణ చరితం (శతకం) రచించిన ఉండ్రాళ్ళ రాజేశం ధన్యులు

కృష్ణతత్వం తెలిపే కృష్ణ చరితం ప్రతి ఒక్కరు చదవాల్సిన శతకమని రాష్ట్ర గౌర్రె కాపరుల సంఘం అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. ప్రముఖ కవి రచయిత ఉండ్రాళ్ళ రాజేశం రచించిన కృష్ణ చరితం (శతకం) శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ సిద్దిపేట నందు శనివారం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ పండిత పామరులకు అర్థమయ్యేలా కృష్ణ చరితం రచన ఉందని, ఉండ్రాళ్ళ రాజేశం ఆటవెలది పద్యాలు అమృతంలా ఉంటాయన్నారు. కృష్ణుడు తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, బాగవత, భారతంలోని ప్రతి అంశాన్ని సృజించన ఉండ్రాళ్ళ రాజేశం చిరస్మరణీయులన్నారు. ప్రతి జాతి చరిత్ర లిఖించబడాలన్నారు. కృష్ణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శమన్నారు. అఖిల భారత మహాసభ జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ కృష్ణుని చరిత్ర మొత్తం సులభతరంగా పద్యాలతో అందించిన ఉండ్రాళ్ళ రాజేశం జన్మ ధన్యమైందని అన్నారు. కృష్ణుడిపై రచన చేయడం గొప్ప విషయమని అందుకు రాజేశం అదృష్టవంతులన్నారు. యాదవ సంఘం టౌన్ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం యాదవ్ మాట్లాడుతూ చరిత్రలో నిలిచేపోయే గ్రంథం కృష్ణ చరితం శతకమన్నారు. కాల్వ రాజయ్య పుస్తకాన్ని సమీక్షించి కృష్ణ తత్వాన్ని తెలిపారు. బైరి రాములు, గౌర్రె మల్లికార్జున్, బైరి అనిల్ కుమార్, బాగు యాదగిరి, తలారి చంద్రశేఖర్, దాసరి రాజు, సందెబోయిన రాజు, చింతల బాల్ నర్సయ్య, తెల్జీరు ఐలయ్య, అక్కెం ఐలయ్య, ఉండ్రాళ్ళ తిరుపతి, దాసరి శ్రీనివాస్, తెల్జీరు శ్రీనివాస్, మంచాల ఎల్లయ్య, బొల్లు రాము, నల్ల వెంకటేశం,



కుక్కల తిరుపతి, గుండెల్లి సత్యలక్ష్మి, బత్తుల రాములు, జక్కుల రాజేశం, అత్తిని పర్శరాములు, నూనె రాజయ్య, దారబోయిన రాజు, బైరి రమేష్, కాటికె నర్సింలు, దశరథం, చెట్టవేణి యాదగిరి, సంపత్ యాదవ్, కట్టా బిక్షపతి, మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వీరన్నపేట అభివృద్ధి యే నా లక్ష్యం


**గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ శివ శంకర్ గౌడ్**

**చేర్యాల, ఆగస్టు 16 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన తాజా మాజా ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్ గౌడ్ జన్మదిన వేడుకలు వీరన్నపేట గ్రామంలో జరిగాయి.. శివ శంకర్ గౌడ్ వీరన్న పేట గ్రామంలో పేదంటి ఆడ పిల్లల పెళ్లిలకు పుస్తే మట్టెలు అందించడం అలాగే ఎవరైనా చనిపోతే ఆర్థిక సాయం అందించడం జరిగింది, జరుగుతుంది.. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ నేను ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న నా గ్రామ అభివృద్ధి కొరకు అనుక్షణం పాటుపడతానని గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.. అదే విధంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యక్షంగా పరోక్షంగా తెలిపిన ప్రతి ఒక్కరికి శివశంకర్ ధన్యవాదాలు తెలియజేశారు.. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు

## రైతులకు యూరియా వెంటనే అందించాలి

**బీ ఆర్ యస్ గజ్వేల్ ఇంచార్జి బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ మండలం రాజీవ్ రహదారి రీమ్మనగూడా వద్ద వర్షాన్ని సైతం లెక్క చేయకుండా యూరియా కోసం యూరియాను వెంటనే రైతులకు అందించాలని బిఅర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజీవ్ రహదారి దిగ్బంధం ధర్నా రాజీవ్ రహదారి పై భారీగా నిలిచిపోయిన వాహనాలు. ప్రభుత్వం గజ్వేల్ లో యూరియా రాక్ పాయింట్ పునరుద్ధరించి రైతులకు కొరత లేకుండా వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 13 వేల గ్రామాల రైతులు పాసు బుక్కులతో యూరియా కోసం రోడ్లపై ఉన్నారు.గజ్వేల్ లో కేసీఆర్ ఉన్నప్పుడు మార్కెట్ యార్డులలో గోడౌన్ లు పెట్టి రాక్ పాయింట్ ద్వారా యూరియా అందించారు. రేవంత్ రెడ్డి గజ్వేల్ లో రాక్ పాయింట్ తీసేసారు. పార్లమెంట్ లో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు.బిఆర్ఎస్ హయాం లో రైతు కు కావలసినవన్ని సకాలం లో ఇచ్చాం రాక్ పాయింట్ ఓపెన్ చేయకపోతే వంటిమామిడి నుండి దుద్దేడ వరకు రోడ్డు దిగ్బంధం చేస్తాం.వంటా వార్పు కార్యక్రమం చేస్తాం.రాజీవ్ రహదారిపై వేల మంది రైతులతో రహదారి దిగ్బంధం చేస్తాం. అన్ని కెనాల్ లు ఓపెన్ చేసి రైతులకు పుష్కలంగా నీళ్లు అందించాలి.లేదంటే రైతులు నీకు సరైన గుణపాఠం చెప్తారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మెదక్ జిల్లా ఉమ్మడి డిసిసిబి డైరెక్టర్ ములుగు మండల పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి నాయకులు బారాస రాష్ట్ర సమితి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేష్ గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండే మధు. సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు కొండపాక జెడ్పిటిసి అనంతల ప్రశాంత్. కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ కొమ్ము నవీన్ కుమార్. మనోహర్ బాద్ ఎంపీపీ ఫోరమ్ రవి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి దయాకర్ రెడ్డి కనకేష్ ముదిరాజ్ దాస చంద్రశేఖర్ పెద్ద ఎత్తున నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అంశం గెలుపు శీర్షిక విజయం సాధిస్తే

తలమీద తట్టెడు మట్టి పెట్టి పంపిస్తే
పది మొక్కలు మొలిపించి, పంచాలి
మట్టికి భూమికి అనుబంధం సర్వస్వమని చాటాలి
మట్టి బుర్రనైనా సాన పడితే
నాగలి సాళ్లు తీసి పండిస్తుంది పంటలు
ఎంచుకున్న రంగంలో విజయాలు కొన్ని వరించగానే
గెలుపు బలుపు తలకెక్కితే పతనానికి మలుపు
గెలుపు తలుపులు మన కోసం తెరిచుండవు
నిరంతర సాధన గాలిలా విస్తరిస్తే
చొచ్చుకపోవచ్చు ఏ సందు, సందర్భం దొరికినా
గెలుపు గుర్రాలను అదుపు చేసి పరుగెత్తించాలంటే
శ్రీకృష్ణ సారధి లాంటి గురువులు చేయాలి మార్గదర్శనం
అందరి ఆరాటం, పోరాటం విజయాన్ని పిడికిట పట్టడమే
సమాజ పద్మ వ్యూహంలో చిక్కుకున్న వాళ్ళం
నిరాశ, నిస్పృహ నిప్పులతో చెలగాటాలెన్నో తప్పవు
కాళ్లు కాలకుండా, శరీరం అదుపు తప్పకుండా
నిప్పల గుండాలు, నీళ్ల సుడులు దాటాలి తప్పదు
విజయాలు జీవితాన్ని మార్చాలి మంచి
మానవులుగా అహం కళ్ళు నెత్తికెక్కితే
శిఖరాలెక్కం,
లోయలో పడిపోతాం
విజయాల తోవలో అందరినీ
నడిపించగలిగితే
జీవితం సార్థకం,
జీవనం అనుసరణీయం



కొమురవెల్లి అంజయ్య
సిద్దిపేట

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మర్రి పురూరవరెడ్డి

**సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 16 ( సిద్దిపేట పవర్):**

మోండా మార్కెట్ శ్రీసాయిబాబా ఆలయాన్ని శనివారం రాష్ట్ర బీజేపీ యువ మోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి సందర్శించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన ఇద్దరు కూతుర్లతో కలసి ఆయన బాబాను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మంచాల గోపి, నాయకులు గణేశ్ రాజకుమార్,గుంటి సత్యనారాయణ,కిరీటా, చంద్రపాల్ రెడ్డి, కుమార్,గోపి శ్రీనివాస్,నరేశ్ పాల్గొన్నారు.

